క్లుప్తంగా

అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

ఖలీల్‌వాడి : అక్రమ అరెస్టుల ద్వారా ఉద్యమాలను ఆపలేరని సీపీఎం జిల్లా కార్యదర్శి రమేశ్ బాబు పేర్కొన్నారు. జీపీ కార్మికులకు మద్దతుగా తాము చేస్తున్న నిరసనలను పోలీసులు అరెస్టులతో అడ్డుకోవాలని చూడడం సరైంది కాదన్నారు. అరెస్ట్ చేసిన నాయకులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

బస్సు పాస్‌ల అందజేత



ఖలీల్‌వాడి : ఆర్టీసీ ప్రయాణికులకు ఆర్థిక భారం త గ్గించేందుకు ప్రవేశపెట్టిన పల్లెవెలుగు బస్సు పాసులను డిప్యూటీ ఆర్‌ఎం (ఆపరేషన్) ప్రయాణికులకు మంగళవారం అందజేశారు. జిల్లా కేంద్రం నుంచి 5 కిలోమీటర్ల పరిధిలో ప్రయాణించే ప్రయాణికులకు ఈ పాస్‌లు ఉపయోగపడుతుందన్నారు. చిన్న వ్యాపారులకు సౌలభ్యంగా ఉంటుందన్నారు.

27 సెల్‌ఫోన్లు స్వాధీనం



ఖలీల్‌వాడి : నగరంలో ఒకటవ టౌన్ పోలీస్ స్టేషన్‌లో సీఈఐఆర్ ద్వారా 27 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ హెచ్‌వో విజయ్ బాబు తెలిపారు. 27 సెల్‌ఫోన్లు విలువ రూ. 6 లక్షలు ఉంటుందని పోర్టల్ ద్వారా 15 రోజుల వ్యవధిలోనే రికవరీ చేసినట్లు తెలిపారు. సెకండ్‌హ్యాండ్ మొబైల్ ఫోన్‌లను కొనేటప్పుడు జాగ్రత్తగా వ్యవహరించాలని వారు ఈ సందర్భంగా సూచించారు.

పాఠశాల అభివృద్ధికి విరాళం



జక్రాన్‌పల్లి : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉ న్నత పాఠశాల అభివృద్ధికి ఎర్రగొల్ల సంఘ సభ్యు లు రూ. 30వేల విరాళాన్ని అందజేశారు. ఈ మేర కు పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ గడ్డం రాజారెడ్డికి రూ. 30వేల చెక్కును ఎర్రగొల్ల సంఘ సభ్యులు అందజేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ జక్కం బాల్‌కిషన్, ఎంపీటీసీ సభ్యులు గడ్డం గంగారెడ్డి, త లారి మరియా సతీష్, సొసైటీ చైర్మన్ గంగారెడ్డి, ఎర్రగొల్ల సంఘ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

పొంగిపొర్లుతున్న కప్పలవాగు



సిరికొండ : మండలంలో సోమవారం రాత్రి నుండి ఎడతెరపి లేకుండా వర్షం కురుస్తోంది. వానకాలం ప్రారంభమై నెల గడిచిపోతున్నప్పటికీ వర్షాలు లేక అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేశారు. వర్షం జోరుగా కురవడంపై అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. 63.4 మి.మీ వర్షపాతం నమోదైంది. వర్షాలకు మండలంలో ప్రధాన సాగునీటి వనరుగా ఉన్న కప్పలవాగు ఉధృతంగా ప్రవహిస్తోంది.

పీవీ విగ్రహం ఆవిష్కరణకు ఆహ్వానం



నిజామాబాద్ సిటీ/నిజామాబాద్ నాగారం : తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ సంఘం ఇందూరు నిజామాబాద్ శాఖ అధ్యక్షుడు కిరణ్ దేశ్‌ముఖ్ ఆధ్వర్యంలో మంగళవారం రూరల్ ఎమ్మెల్యే, ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్‌ను క్యాంప్ కార్యాలయం కలిశారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌రోడ్డు బోర్గాం(పి) చౌరస్తాలో ఏర్పాటు చేసిన మాజీ ప్రధాని పీవీ నరసింహారావు విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం గురించి మాట్లాడారు. బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పీవీ నరసింహారావు విగ్రహావిష్కరణ కార్యక్రమానికి హాజరు అవుతానని వారికి హామీ ఇచ్చారు. పీవీ విగ్రహాన్ని బోర్గాం (పీ) చౌరస్తాలో నెలకొల్పేందుకు అవకాశం కల్పించిన ఆర్టీసీ చైర్మన్‌కు బ్రాహ్మణ సంఘం సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి రొట్టె సురేష్ శర్మ, కోశాధికారి రమేష్ కులకర్ణి(పుల్కల్), కోఆర్డినేటర్ లక్ష్మీనారాయణ భరద్వాజ్, సభ్యులు కోస్లీ చంద్రశేఖర్, సుధాకర్ రావు పాల్గొన్నారు.

మోదీతోనే దేశాభివృద్ధి

ఆర్మూర్‌టౌన్ : దేశ అభివృద్ధి కేవలం ప్రధాని మోదీతోనే సాధ్యమని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి పల్లెగంగారెడ్డి అన్నారు. పట్టణంలో మంగళవారం పార్టీ ఆధ్వర్యంలో ఆయన కేంద్ర ప్రభుత్వ పథకాల పుస్తకాలను పలువురికి అందజేశారు.

శివారు కాలనీలు జలమయం

- భారీ వర్షాలతో ఇళ్లలోకి నీరు
- నానా ఇక్కట్లు పడుతున్న ప్రజలు
- పర్యవేక్షణ చేయని మున్సిపల్ అధికారులు



నగరంలో ధర్మపురి హిల్స్ కాలనీలో ఇళ్లలోకి వచ్చిన వర్షం నీరు

నిజామాబాద్‌నాగారం : రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో రోడ్లన్నీ జలమయయ్యాయి. శివారు కాలనీలు, లోతట్టు ప్రాంతాలో వరద ఏరులై పారుతోంది. మరో రెండు రోజులు భారీ నుంచి అతిభారీ నుంచి వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున లోతట్టు ప్రాంతాలు పూర్తిగా జలమయమయ్యే అవకాశముంది. సంబంధిత అధికారులు మాత్రం పర్యవేక్షణ చేయకపోవడంతో ఆవేదన చెందుతున్నారు.

వరద ఏరులై పారుతుంది..

నిజామాబాద్ నగరంలో కురుస్తున్న వర్షాలతో వరద ఏరులై పారుతుంది. నగరంలోని ప్రధాన రహదారులపై వర్షం నీరు ఎక్కడికక్కడ నిలిచి ఉంటుంది. నాసిరకంగా రోడ్లు వేయడంతో రోడ్లపై ఇప్పటికే గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా మారాయి. ముఖ్యంగా బస్టాండ్, రైల్వేస్టేషన్, పూలాంగ్, కంఠేశ్వర్, తదితర ప్రధాన రహదారుల్లో వర్షం నీరు నిలిచి ఉంటుంది. వాహనాదారులు, పాదచారులు నానా ఇక్కట్లు పడుతు రాకపోకలు సాగిస్తున్నారు. ఇక శివారు కాలనీల్లో వర్షం ఏరులై ప్రవహిస్తోంది.

ఈ ప్రాంతాల్లో..

నగరంలోని సాయినగర్, చంద్రశేఖర్‌కాలనీ, వర్ని రోడ్, ఆర్యనగర్, తదితర ప్రాంతాల్లో వర్షం ఎక్కడిక్కడ నిలిచి ఉంటుంది. ఖాళీ ప్రదేశాలు, ఓపెన్‌ప్లాట్లలో నీరు నిల్వ ఉంటుంది. డ్రైనేజీల్లో పూడిక సక్రమంగా తీయకపోవడంతో డ్రైనేజీలో నిలిచి ఉంటుంది. ఇక లోతట్టు ప్రాంతాలైనా ధర్మపురి హిల్స్, డ్రైవర్స్‌కాలనీ, నాగారం, పెయింటర్స్‌కాలనీ, ఆటోనగర్ తదితరప్రాంతాల్లో వరద ఇళ్లలోకి వస్తుంది. సరైనా డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో వర్షం నీరు అంతా ఇళ్లలోకి వస్తుందని స్థానికులు ఆవేధన చెందుతున్నారు.

రెండు రోజులుగా కురుస్తున్నప్పటికీ..

రెండు రోజులుగా వర్షాలు కురుస్తున్నప్పటికీ సంబంధిత మున్సిపల్ పర్యవేక్షణ చేయడం లేదని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నా కనీసం చూడడం లేదంటున్నారు. వర్షాల వల్ల ప్రతి ఏడాది సమస్యలు వస్తున్నా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని, లోతట్టు ప్రాంతాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజాప్రతినిధులు కూడా సమీక్షలతో కాకుండా క్షేత్రస్థాయిలోకి వెళ్లి పర్యవేక్షిస్తే ప్రజల సమస్యలు తెలుస్తున్నాయని నగరవాసులు కోరుతున్నారు. రెండురోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశమున్నందున అధికారులు అప్రమత్తం కావాలంటున్నారు.



రైల్వేస్టేషన్ ముఖద్వారం వద్ద నిలిచిన వర్షం నీరు

> **ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలి**
>
> వర్షాలతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. లోతట్టు ప్రాంతాలు మునిగిపోతున్నాయి. మరో రెండు రోజులు భారీ వర్షాలు ఉన్నాయి. వెంటనే అధికారులు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలి. ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలి.
>
> – సయ్యద్ ఖైసర్, కాంగ్రెస్ మైనారిటీ నాయకులు

వర్షమొస్తే మైదానం చెరువే..

- గూపన్‌పల్లి పాఠశాలలో దుస్థితి
- అవస్థలు పడుతున్న విద్యార్థులు



నీటితో నిండిన గూపన్‌పల్లి పాఠశాల మైదానం

నిజామాబాద్ సిటీ : చిన్నపాటి వర్షానికి గూపన్‌పల్లి ప్రభుత్వ పాఠశాల చెరువును తలపిస్తోందన్న తరబడి ఈ సమస్య విద్యార్థులను, ఉపాధ్యాయులను వేధిస్తున్నప్పటికీ సంబంధీకులు ఎవరూ ఈవైపు కన్నెత్తి చూడడం లేదు. రెండురోజులుగా ఆగకుండా కురుస్తున్న వర్షానికి పాఠశాల మైదానం చెరువును తలపిస్తోంది. పాఠశాల మైదానం లోతట్టుగా ఉండటం, అందులో నిలిచిన నీళ్లు బయటకు వెళ్లేందుకు డ్రైనేజీలు లేకపోవటంతో కురిసిన వర్షం నీళ్లు వర్షాలు తగ్గాక మైదానంలోనే ఇంకిపోతోంది. అప్పటివరకు పాఠశాల టీచర్లు, విద్యార్థులు నిలిచిన నీటిలో నుంచే పాఠశాలలో అడుగుపెట్టాల్సి వస్తోంది.

నిలిచే నీటితో దోమల వృద్ధి..

పాఠశాల మైదానంలో నీరు బయటకు వెళ్లే అవకాశం లేకపోవటంతో నిల్వ ఉన్న నీటిపై దోమలు వృద్ధి చెందుతున్నాయి. బయట ప్రాంతాల్లో ఎటువంటి నీళ్లు నిల్వ లేకుండా చూసుకోవాలని ఒకవైపు వైద్య, మున్సిపల్ అధికారులు చెబుతున్నా ఇక్కడ మాత్రం అటువంటి పరిస్థితి లేకుండా పో యింది. చదువుకోడానికి వచ్చే విద్యార్థులు దోమల బారిన పడి రోగాలపాలయ్యే అవకాశముంది. వర్షాకాలం కావటంతో సీజనల్ వ్యాధులొచ్చే అవకాశముందని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు.

> **మొరం వేయిస్తాం..**
>
> గూపన్‌పల్లి ప్రభుత్వ పాఠశాలలో వర్షం కురిస్తే మైదానంలో నీళ్లు బయటకు వెళ్లకుండా నిల్వ ఉంటున్నాయి. మైదానంలో మొరం వేయించే పనులకు ప్రతిపాదనలు పెట్టాం. నిధులు త్వరలో రాగానే మైదానంలో మొరం వేయించి మైదానం ఎత్తును పెంచుతాం. ఉపాధ్యాయులు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యను తీర్చుతాం.
>
> – శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేటర్

ఎస్‌డీఎఫ్ ప్రొసీడింగ్‌ల అందజేత



జక్రాన్‌పల్లి : మండలంలోని తొర్లికొండ, అర్గుల్, జక్రాన్‌పల్లి గ్రామాల్లోని కమ్యూనిటీ భవనాల నిర్మాణాల కోసం ఎస్‌డీఎఫ్ ప్రొసీడింగ్ కాపీలను కుల సంఘాల సభ్యులకు టీఎస్‌ఆర్టీసీ చైర్మన్, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ మంగళవారం పంపిణీ చేశారు. మండలంలోని తొర్లికొండ గౌడ సంఘానికి రూ.10లక్షలు, అర్గుల్ మాల సంఘానికి రూ. 7.50 లక్షలు, మాదిగ సంఘానికి రూ. 7.50 లక్షలు, జక్రాన్‌పల్లి ఎస్సీ మాల సంఘానికి రూ. 25 లక్షల ప్రొసీడింగ్ పత్రాలను కుల సంఘాల ప్రతినిధులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా ఒలింపిక్ సంఘం ఉపాధ్యక్షుడు, ధర్పల్లి జెడ్పీటీసీ సభ్యుడు బాజిరెడ్డి జగన్, అంజాగౌడ్, శేఖర్‌గౌడ్ పాల్గొన్నారు.

ఎస్సైల బాధ్యతల స్వీకరణ

ఖలీల్‌వాడి : నగరంలోని మూడు స్టేషన్లకు ముగ్గురు ఎస్సైలను ఎటాచ్ చేశారు. రెండో టౌన్ ఎస్సైగా అశోక్, నాల్గో టౌన్ ఎస్సైగా సంజీవ్ బాధ్యతలు స్వీకరించారు. వీరిద్దరు జగిత్యాల జిల్లా నుంచి బదిలీపై ఇక్కడి వచ్చారు. ఆరో టౌన్ ఎస్సైగా రవీందర్ బాధ్యతలు చేపట్టారు. ఆదిలాబాద్ నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు.

సిరికొండ ఎస్సైగా రమేశ్..

సిరికొండ : సిరికొండ పోలీస్‌స్టేషన్ ఎస్సైగా జి రమేష్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. రమేష్ జగిత్యాల జిల్లా నుండి ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఇక్కడ విధులు నిర్వహించిన నర్సింలు జగిత్యాల జిల్లాకు బదిలీ అయ్యారు.

డిచ్‌పల్లి ఎస్సైగా మహేశ్..

డిచ్‌పల్లి : డిచ్‌పల్లి నూతన ఎస్సైగా మహేశ్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎస్సైగా పనిచేసిన గణేశ్ త్వరలో జరగబోయే ఎన్నికల నేపథ్యంలో నిర్మల్ జిల్లాకు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో నిర్మల్ జిల్లా నుంచి వచ్చిన మహేశ్ ఎస్సైగా బాధ్యతలు స్వీకరించారు.

ఇందల్వాయి ఎస్సైగా మహేశ్

ఇందల్వాయి : నిర్మల్ టౌన్ నుండి బదిలీపై వచ్చిన ఎస్సై సిలివేరి మహేశ్ ఇందల్వాయి మండల నూతన ఎస్సైగా మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎస్సై బి నరేశ్‌బదిలీపై నిర్మల్‌కు వెళ్లారు.

మోపాల్ ఎస్సై బదిలీ

మోపాల్(నిజామాబాద్‌రూరల్) : మోపాల్ పోలీస్ స్టేషన్ ఎస్సై జి మహేశ్ రూరల్ ఎస్సైగా బదిలీ అయ్యారు. ఈ మేరకు మంగళవారం రూరల్ పోలీస్‌స్టేషన్‌లో బాధ్యతలు స్వీకరించారు. మహేశ్ ఏడాదిన్నరపాటు మోపాల్ ఎస్సైగా విధులు నిర్వర్తించారు. కాగా మోపాల్ ఎస్సైగా ఇంకా ఎవరినీ కేటాయించలేదు. ఏఎస్సై దయాళ్‌సింగ్‌కు బాధ్యతలు అప్పగించారు. అంతకుముందు మోపాల్ పీఎస్‌లో ఏఎస్సైలు, కానిస్టేబుళ్లు ఆయనకు ఘనంగా వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో ఏఎస్సైలు దయాళ్ సింగ్, రమేష్‌బాబు, సిబ్బంది పాల్గొన్నారు.



నిజామాబాద్ రూరల్ ఎస్‌హెచ్‌వోగా మహేశ్..



ఎస్‌హెచ్‌వో మహేశ్‌ను సన్మానిస్తున్న సిబ్బంది

రూరల్ ఎస్‌హెచ్‌వోగా మహేశ్..

నిజామాబాద్ సిటీ : నిజామాబాద్ రూరల్ పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్‌వోగా మహేశ్ మంగళవారం బాధ్యతలు తీసుకున్నారు. ఎన్నికల బదిలీల నేపథ్యంలో ఇక్కడ గత రెండేళ్లుగా పనిచేసిన లింబాద్రి నిర్మల్‌కు బదిలీ కాగా, మోపాల్ మండలం ఎస్సైగా పని చేస్తున్న మహేష్‌ను నిజామాబాద్ రూరల్ పీఎస్‌కు బదిలీ చేశారు. ఈ మేరకు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు.



సిరికొండ ఎస్సైగా రమేశ్..



డిచ్‌పల్లి ఎస్సైగా మహేశ్..



ఇందల్వాయి ఎస్సైగా మహేశ్

సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలి

- ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని ముట్టడించిన జీపీ కార్మికులు
- వర్షాన్ని కూడా లెక్కచేయక నిరసన





రూరల్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ఎదుట ధర్నా చేస్తున్న కార్మికులు, జక్రాన్‌పల్లిలో..

మోపాల్(నిజామాబాద్‌రూరల్) : జీపీ కార్మికులు, ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి చొరవ చూపాలని సీపీఎం, సీఐటీయూ, ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శులు రమేశ్ బాబు, నూర్జహాన్, సుధాకర్, జిల్లానాయకులు జేపీ గంగాధర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు జీపీ కార్మికుల సమ్మె మంగళవారం కొనసాగింది. సమ్మెలో భాగంగా రూరల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ముట్టడించారు. సమ్మెకు ప్రజాసంఘాలు మద్దతు పలికాయి. వర్షాన్ని కూడా లెక్క చేయకుండా జీపీ కార్మికులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ జూలై 6 నుంచి సమ్మె కొనసాగుతోందని, సమ్మె నివారణకు చర్యలు చేపట్టాలని సీఎం కేసీఆర్‌కు లేఖ రాయాలని కోరారు. పీఆర్సీలో నిర్ణయించిన మేరకు సిబ్బందికి రూ. 15,600, రూ. 19,500 చెల్లించాలని, ప్రమోషన్లు ఇవ్వాలన్నారు. మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దుచేసి పాత పద్ధతిలోనే వివిధ కేటగిరీలను కొనసాగించాలన్నారు. కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు కటారి రాములు, శివ, భూమన్న, వెంకన్న, మురళి, రాజేష్, గంగారాం, నందు, సావిత్రి, ధర్మన్న, ప్రదీప్, సాయిలు, లక్ష్మి, సుజాత, సాయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లిలో..

జక్రాన్‌పల్లి : జక్రాన్‌పల్లి మండలంలో గ్రామ పంచాయతీ కార్మికులు మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. వర్షం కురుస్తున్నప్పటికి తడుస్తూనే కార్మికులు తమ నిరసనను కొనసాగించారు. జిల్లా జేఏసీ చైర్మన్ దాసు, జీపీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు సవీన్, ప్రధాన కార్యదర్శి భానుచందర్, ఉపాధ్యక్షుడు సుంకరి శ్రీనివాస్, కార్మికులు పాల్గొన్నారు.

నివాస ప్రాంతాల్లో నీరు నిలవొద్దు

- మేయర్ దండు నీతూ కిరణ్
- వర్షాలపై అధికారులతో సమీక్ష



మాట్లాడుతున్న మేయర్ దండు నీతూకిరణ్

నిజామాబాద్ నాగారం : రెండు రోజుల నుంచి వర్షాలు కురుస్తున్నాయని, మరో రెండు రోజులు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున నివాస ప్రాంతాల్లో నీరు నిల్వకుండా తగు చర్యలు తీసుకోవాలని మేయర్ దండు నీతూ కిరణ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం ప్రత్యేకంగా ఇంజినీరింగ్, శానిటేషన్ అధికారులతో మేయర్ సమీక్షించారు. మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన మేయర్ వర్షాకాలం దృష్ట్యా లోతట్టు ప్రాంతాలకు చేరే నీటిని నాలాల ద్వారా దారి మళ్లించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. అవసరం ఉన్న చోట్ల తాత్కాలిక కాలువలను తవ్వి నీరు నివాస సముదాయాల్లో చేరకుండా జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. వర్షం నీరు మురికి కాలువల ద్వారా మళ్లించేప్పుడు ఎక్కడ తాగునీరు, మురికి నీటితో కలుషితం కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మంచి నీటి పైప్‌లైన్ లీకేజిలను తక్షణమే అరికట్టాలన్నారు. వర్షాలతో పాటు ఇతర విష జ్వరాలు ప్రబలకుండా చూడాలని తెలిపారు. ఈ సమావేశంలో ఎగ్జిక్యూటివ్ ఎస్‌ఈ నర్సింగ్‌రావు, ఎంఈ మురళీమోహన్‌రెడ్డి, డీఈలు ముస్తాక్, సాగర్, లక్ష్మీనారాయణ, సుదర్శన్‌రెడ్డి, ఇన్‌చార్జి ఎంహెచ్‌వో సాజిత్‌అలీ, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు ఇతర అధికారులు పాల్గొన్నారు.

మల్కాపూర్ తండాలో ఘనంగా తీజ్



తీజ్ ఉత్సవంలో పాల్గొన్న మహిళలు

నిజామాబాద్ సిటీ : రూరల్ మండలం మల్కాపూర్ తండాలో మంగళవారం ఘనంగా తీజ్ పండుగను జరుపుకున్నారు. గ్రామంలో చిన్నాపెద్ద అందరు క్షేమంగా ఉండాలని, పంటలు సంవృద్ధిగా పండాలని, పెండ్లి కాని యువతులకు పెళ్లిళ్లు కావాలని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో ఉన్న శ్రీ జగదంబ మాత, శ్రీ సేవాలాల్ మహారాజ్, శ్రీ రామారావు మహారాజ్‌ల మందిరాలకు వెళ్లి పూజలు చేశారు. రూరల్ మండలం ఎంపీపీ బానోత్ అనూషా ప్రేం నాయక్, సర్పంచ్ హరిచంద్ నాయక్, మందిరం చైర్మన్ మున్నినాయక్, గంగారాం నాయక్, మండల ఎస్టీసెల్ అధ్యక్షుడు బానోత్ గోపాల్ నాయక్, మండల ఎస్టీసెల్ ప్రధాన కార్యదర్శి వసంత్ రావు నాయక్, ఉపసర్పంచ్ మోతీనాయక్, బీఆర్‌ఎస్ నాయకులు, కారోబార్లు పాల్గొన్నారు.

ఏఐసీసీ నేతలను కలిసిన సంజయ్





ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, తెలంగాణ ఇన్‌చార్జి మాణిక్‌రావు ఠాక్రేను కలిసిన సంజయ్

ఖలీల్ వాడి : ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ తెలంగాణ ఇన్‌చార్జి మాణిక్‌రావు ఠాక్రేను నగర మాజీ మేయర్ కాంగ్రెస్ సీనియర్ నేత సంజయ్ సోమవారం ఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ డీఎస్ ఆరోగ్య పరిస్థితిని వాకబు చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ రాబోయే ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై వారు తనతో చర్చించారన్నారు. ఉమ్మడి ఏపీలో రెండుసార్లు కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకుని రావడానికి డీఎస్ ఎంతో కీలకంగా పనిచేశారని, ప్రస్తుతం ఆయన సేవలు కాంగ్రెస్‌కు ఎంతో అవసరమన్నారన్నారు. సర్వేలన్నీ కాంగ్రెస్‌కు అనుకూలంగానే ఉన్నాయని తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రాబోతుందని వారు పేర్కొన్నారన్నారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో పార్టీ పరిపుష్టతకు కృషి చేయాలని, నాయకుల పనితీరుపై పూర్తినిఘా ఉంటుందని, రాజకీయాల్లో డీఎస్‌లా పేరు సంపాదించుకోవాలని వారు తనకు సూచించారని సంజయ్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

మంత్రిని కలిసిన మున్సిపల్ కమిషనర్ మంద మకరందు



వేల్పూర్: నిజామాబాద్ మున్సిపల్ నూతన కమిషనర్‌గా నియమితులైన మకరందు మంగళవారం రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డిని వేల్పూర్‌లోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఆయనకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	61,150	వెండి (కిలో)	77,800
22 క్యారెట్స్	56,378		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సడ్	220
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	800

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	100	130	గాజరుగడ్డ	35	60
బెండకాయ	40	60	పచ్చిమిర్చి	90	120
బీరకాయ	50	70	దోసకాయ	20	40
దొండకాయ	10	20	ఆలుగడ్డ	17	30
బీర్నిసుకాయ	80	110	గోబిగడ్డ	15	30
కాకరకాయ	40	60	గోబిపువ్వు	40	60
వంకాయ	10	20	బీట్‌రూట్	30	50
పాలకూర	15	30	కరివేపాకు	40	60
మెంతికూర	50	70	చామగడ్డ	40	60
కొత్తిమీర	40	60	గోరుచిక్కుడు	40	60
పుదీనా	50	70	చిక్కుడుకాయ	40	60
క్యాప్సికం	60	80			

– ఇందూరు

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	బేబి-2023 (తెలుగు) - 10.30, 4.20, 7.30, 10.30 సామజవరగమన - 1.40
స్క్రీన్-2	మిషన్ ఇంపాజిబుల్(తెలుగు)- 10.25 బేబి-2023(తెలుగు)-1.30 సామజవరగమన - 4.35,7.40 రంగబలి (తెలుగు) - 10.30
స్క్రీన్-3	మహావీరుడు - 10.20,4.30 మిషన్ ఇంపాజిబుల్(తెలుగు)-1.25 7.30,10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	బేబి(తెలుగు)- 6.10 9.45 మిషన్ ఇంపాజిబుల్(తెలుగు)-2.40
స్క్రీన్-2	మిషన్ ఇంపాజిబుల్ (ఇంగ్లీష్) - 11.55, 7.00, 10.30 బేబి(తెలుగు) - 3.25
స్క్రీన్-3	మహావీరుడు(తెలుగు)-10.05, 6.55 ఇన్సిడియోస్(ఇంగ్లీష్)-1.30 రంగబలి(తెలుగు)-4.00 నాయకుడు(తెలుగు)-10.20
స్క్రీన్-4	బోగాన్ (తెలుగు) - 10.05 సామజవరగమన(తెలుగు)-1.05 నాయకుడు(తెలుగు)-4.05 రంగబలి(తెలుగు)- 6.20 భారతీయ బి(తెలుగు)-10.15
దేవి	మహావీరుడు(తెలుగు)
నటరాజ్	మిషన్ ఇంపాజిబుల్(తెలుగు)
లలితామహల్	నాయకుడు(తెలుగు)
విజయ్	బేబి